ప్రజల మాట ప్రగతి బాట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

## సమస్యలు పరిష్కరించాలి

దుండిగల్,నవంబర్13: కుత్బుల్లాపూర్‌నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు,బస్తీలకు చెందిన ప్రజలు,సంక్షేమసంఘాల ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సోమవారం ప్రభుత్వ విప్,ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ,తమ కాలనీలు,బస్తీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

## రసాయన పరిశ్రమలో అగ్ని ప్రమాదం

జీడిమెట్ల, నవంబర్ 13 : ఓ రసాయన పరిశ్రమలో పటాకులు పడడంతో అగ్ని ప్రమాదం సంబవించిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు , ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఫేజ్ 1లో శ్రీశ్రీ కెమికల్ పరిశ్రమను శ్రీకాంత్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి కంపెనీ పక్కన పటాకులు కాలుస్తుండడంతో మిరుగులు రసాయన పరిశ్రమలో పడడంతో మంటలు అంటుకున్నాయి. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**జగద్గిరిగుట్టలో...**

జగద్గిరిగుట్ట,నవంబర్13: నిప్పురవ్వలు పడి జగద్గిరిగుట్టలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సంజయ్‌పురికాలనీలో సోమయ్యకు చెందిన ఇంటిముందు ద్విచక్రవాహనం నిలిపి ఉంది. సాయంత్రం పరిసరాల్లో పటాకులు కాల్చడంతో ఇంటిపై నిప్పురవ్వలు పడ్డాయి. సంఘటనలో ఇంట్లో నిలువ ఉంచిన అలంకరణ వస్త్రాలు, ద్వి చక్ర వాహనం కాలిపోవడంతోపాటు ఇంటిపైకప్పు రేకులు దెబ్బతిన్నాయి. కార్పొరేటర్ జగన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అధికారులతో మాట్లాడి సాయం అందేలా చూస్తామన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

దుండిగల్, నవంబర్ 13ఫ అయ్యప్పమాల ధరించిన ఓ వ్యక్తి చెరువు వద్ద శవమైతేలాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ జిల్లా పాపన్నపేట ప్రాంతానికి చెందిన రమేశ్(45),అనిత దంపతులు. ఉపాధికోసం వలసవచ్చి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి,బౌరంపేట్‌లోని కుమ్మరిబస్తీలోనివాసముంటున్నారు. అయ్యప్పమాల ధరించిన రమేశ్ కూకట్‌పల్లిలోని సన్నిధానంలో ఉంటున్నాడు, అప్పుడప్పుడు ఇంటికి వచ్చి వెళుతుంటాడు. ఈ క్రమంలో ఈనెల 10వ తేదీన రాత్రి ఇంటికి వచ్చిన రమేశ్ 11న తెల్లవారు జామున తిరిగి కూకట్‌పల్లిలోని సనిధానానికి బయలు దేరాడు. అయితే బౌరంపేట్‌లోని కామునికుంట చెరువువద్ద రమేశ్‌మృతదేహం పడిఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. శనివారం తెల్లవారు జామున సన్నిధానానికి వెళుతుండగా కాలకృత్యాలు తీర్చుకునేందుకు రమేశ్ వెళ్లి చెరువులో పడి మరణించి ఉండవచ్చని మృతుడి భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

కుత్బుల్లాపూర్ మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ పరిధిలో పలు కేసులు నమోదయ్యాయి. బాలానగర్ ఫతేపూర్ వద్ద వాహనాల తనిఖీలో ఉన్న ఎస్ఓటీ పోలీసులకు శక్తి సోమరాజ్ యువకుడు తన ద్విచక్రవాహనంలో 2.20 కిలోల ఎండు గంజాయిని తరలిస్తుండగా పట్టుబడ్డాడు. కొంపల్లిలో శివాలయం సమీపంలో రోహిత్ అపార్ట్‌మెంట్‌లో దాడులు చేయగా నీరుగొండ సాయిమనీశ్‌గౌడ్ వద్ద 20 ఎల్ఎస్‌డీ నార్కొటిక్స్ డ్రగ్స్‌తో పట్టుబడ్డాడు. దేవరాయంజల్ మల్లన్నకాలనీ ఫేస్–2లో మూడవత్ నవీన్ వద్ద 35 బ్లాట్స్ నార్కొటిక్స్ డ్రగ్స్ లభించాయి. నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ తెలిపారు.


ఎమ్మెల్యే వివేకానంద్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు


సంజయ్‌పురి కాలనీ కార్పొరేటర్ జగన్ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న నాయకులు

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి


- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు
- ఇంటింటికీ ప్రచారంలో

**బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే వివేకానంద్**

దుండిగల్,నవంబర్13: తొమ్మిదిన్నరేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి తనకు ఓటు వేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి,మల్లంపేట్‌లో నియోజకవర్గం బీఆర్ఎస్ నేత,కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

- తమ సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న బీఆర్ఎస్ పార్టీ,ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కే తమసంపూర్ణ మద్దతు ఉంటుందని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ ముదిరాజు సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తామంత ఎమ్మెల్యే వివేకానంద్‌కే ఓటువేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు.
- ప్రగతిపథంలో దూసుకుపోతున్న నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం రాత్రి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్,21వ డివిజన్ పరిధిలోని శ్రీసాయినగర్‌లో స్థానిక కార్పొరేటర్ కాసాని శిరీష,సీనియర్ నాయకులు కాసాని వీరేశ్‌ముదిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.
- నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,11వ డివిజన్ కేటీఆర్‌కాలనీలో కార్పొరేటర్ రవికిరణ్‌తో కలిసి నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయప్రసాద్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.
- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో దుండిగల్ తండా,దుండిగల్ గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,నేతలు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు.
- గాజులరామారం సర్కిల్,జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి,సంజయ్‌పురి కాలనీలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
- జీడిమెట్ల, నవంబర్ 13 : కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు మద్దతుగా కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.
- జగద్గిరిగుట్ట డివిజన్ ఉప్పర (సగర) సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కె.పి.వివేకానంద్ ను బలపరుస్తూ ఉప్పర సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు.
- వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వేణు యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన బాలు, ఉమేశ్‌లతో పాటు 50 మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే సాధరంగా ఆహ్వానించారు.
- బాచుపల్లి ప్లజెంట్ విల్లాస్ కు చెందిన ప్రగతి విద్యా సంస్థల అధినేత, టీడీపీ నాయకులు సంకినేని శ్రీధర్ రావు తన అనుచరులతో కలిసి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.


ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతు తెలుపుతున్న బౌరంపేట్ ముదిరాజు సంఘం ప్రతినిధులు


ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు ఏకగ్రీవ తీర్మాన ప్రతిని అందజేస్తున్న సగర సంఘం సభ్యులు



టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పుతున్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు


జగద్గిరిగుట్టలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పుతున్నఎమ్మెల్యే వివేకానంద్

# శుద్ధి కేంద్రాలతో మురుగునీటికి చెక్

కుత్బుల్లాపూర్,నవంబర్13: వివిధ పరిశ్రమలు, ఇతర వాణిజ్య,వ్యాపార, బహుళ నిర్మాణ సముదాయాల నుంచి వెలువడుతున్న మురుగునీటిని తిరిగి శుద్ధి చేసిన నీటిని చెరువులో కలిపేలా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున మురుగునీటి శుద్ధికరణ ప్లాంట్ల నిర్మాణం జోరుగా సాగుతుంది. గతంలో మురుగునీరంతా నేరుగా ఆయా చెరువుల్లో కలిసి చెరువులోని నీరు కలుషితం కావడంతో పాటు భూసారం దెబ్బతినే దుస్థితికి దారితీసింది. మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో ఐదు ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధికరణ కేంద్రాలు నిర్మాణాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. సుమారు రూ.248 కోట్ల వ్యయంతో 66 ఎంఎల్‌డీ సామర్థ్యంతో ప్లాంట్ల నిర్మాణ జరుగుతుంది. ప్రభుత్వ పరంగానే కాకుండా పెద్ద ఎత్తున నివాస సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, భారీ అపార్ట్‌మెంట్లు, ఆస్పత్రులు, పరిశ్రమలు, వాణిజ్యసముదాయాలు ఎస్‌టీపీలను ఏర్పాటు చేసుకునేందుకు మురుగునీటిని శుద్ధి చేసిన తర్వాతే బయటకు వదలాలని నిబంధనలు ఉన్నాయి. రాబోయే రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న చెరువులకు మురుగునీటి తాకిడి తగ్గడంతో పాటు చెరువులు సస్యశ్యామలంగా ఉండేందుకు ఆస్కారం ఉంటుంది.

నియోజకవర్గంలో ఆయా చెరువుల్లో జరుగుతున్న ఎస్‌టీపీల నిర్మాణం. సామర్థ్యం వంటి వివరాలను పరిశీలిస్తే వెన్నెలగడ్డ రూ. 20 కోట్ల 46 లక్షలు 5 ఎంఎల్‌డీ, గాయత్రినగర్ రూ. 20 కోట్ల 52 లక్షలు 5 ఎంఎల్‌డీ, ఫాక్స్‌సాగర్ రూ.45 కోట్ల 37 లక్షలు 14 ఎంఎల్‌డీ, శివాలయనగర్ చెరువు రూ.44 కోట్ల 17 లక్షలు 14 ఎంఎల్‌డీ, పరికి చెరువు రూ.83 కోట్ల 5 లక్షలు 28 ఎంఎల్‌డీగా ఉన్నాయి


ఆకట్టుకుంటున్న అల్లాచెరువు